www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 20 జనవరి 2023

5

వైఎస్ఆర్

కడప-కర్నూలు మీదుగా ప్రత్యేక రైళ్లు

కడప : కడప - కర్నూలు మీదుగా ఈనెల 20, 21 తేదీల్లో వెళ్లేందుకు ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను దక్షిణ మధ్య రైల్వే శాఖ ఏర్పాటు చేసినట్లు కడప రైల్వే స్టేషన్ మేనేజర్ డి.ఎస్. రెడ్డి తెలిపారు. ఈనెల 20న కాచిగూడ టు తిరుపతి ఎక్స్‌ప్రెస్(07797), 21న తిరుపతి టు కాచిగూడ(07798) ప్రత్యేక రైలును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటితోపాటు కొన్ని ప్రత్యేక రైళ్లను కూడా పొడిగించినట్లు తెలిపారు. తిరుపతి టు జల్నా ఎక్స్‌ప్రెస్(07413), ఫిబ్రవరి నుంచి 7 నుంచి 28వ తేదీ వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. జల్నా టు తిరుపతి(07414), ఫిబ్రవరి 12 నుంచి మార్చి 5 వరకు పొడిగించినట్లు తెలిపారు. దీంతో పాటు జల్నాటు చెప్ రా రైలును (07651), ఫిబ్రవరి 8 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు (బుధవారం మాత్రమే) పొడిగించినట్లు తెలిపారు. చెప్ రా టు జెల్న(07652) రైలును ఫిబ్రవరి 10 నుంచి మార్చి మూడవ తేదీ వరకు(శుక్రవారం మాత్రమే) పొడిగించినట్లు తెలిపారు.

విద్యుత్ లోటును ప్రభుత్వమే భరించాలి

భారాలు ఆపకపోతే మరో విద్యుత్ ఉద్యమం
సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ భారాలను తక్షణమే ఆపకపోతే మరో విద్యుత్ ఉద్యమం చేయాల్సి వస్తుందని , 13 వేల కోట్ల విద్యుత్ లోటును ప్రభుత్వమే భరించాలని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్ పేర్కొన్నారు. గురువారం మహావీర్ సర్కిల్ వద్ద ఉన్న విద్యుత్ భవన్ ఎదుట సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రకరకాల పేర్లతో విద్యుత్ ఛార్జీల భారం వేస్తోందన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలు సరఫరా వ్యయం, టారిఫ్ ఆధారంగా గుర్తించిన లోటును రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా పరిగణించాలని డిమాండ్ చేశారు. గతంలో రూ. 9500 కోట్ల లోటును భరించిందని ప్రస్తుతం ఉన్న లోటు రూ.13 వేల కోట్లు కూడా భరించాలని పేర్కొన్నారు. విద్యుత్ రంగ సంస్కరణల అమలు కారణంగా పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరల లాగానే విద్యుత్ ఛార్జీలు రోజురోజుకూ పెరిగేలా ఉందని తెలిపారు. దీని కారణంగా వినియోగదారుడి మీద అదనపు భారం పెరిగే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్ నియంత్రణ సంస్థ నిర్వహిస్తున్న బహిరంగ విచారణలో రానున్న కాలంలో టారిఫ్‌ల ఆధారంగా భారం పడకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంటికీ స్మార్ట్ ప్రిపేయిడ్ మీటర్లు, ప్రతి పంప్ సెట్‌కు మీటర్లు బిగించాలనే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్న విద్యుత్ రాయితీని కొనసాగించాల, లేనిపక్షంలో పోరాటాలు తీవ్రతరం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజానీకం పోరాటాలకు కలిసి రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అవసరమైతే అన్ని రాజకీయ పార్టీలతో కలిపి ఐక్యంగా పోరాటాన్ని తీవ్రతను చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరిరెడ్డి, నగర కార్యదర్శివర్గ సభ్యులు చంద్రారెడ్డి, ఓబులేసు, మహబూబ్ తార, వినోద్ కుమార్, రమణమ్మ, రాజమణి, నారాయణరెడ్డి, గోపాల కృష్ణయ్య, ఓబులయ్య, సుబ్బరాయుడు, జాఫర్ సురేంద్ర, దిలీప్ పాల్గొన్నారు.

నిరసనలో సిపిఎం నాయకులు

ఖర్చులు తగ్గించే ప్రయోగాలు చేయాలి

కెవికె కిసాన్ మేళాలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

వ్యవసాయంలో ఖర్చులు తగ్గించుకునేలా భవిష్యత్‌లో ఇతర ప్రాంతాలు, దేశాల టెక్నాలజీలను ఉపయోగించి ప్రయోగాలు చేస్తే బావుంటుందని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఊటుకూరులోని వ్యవసాయక పరిశోధన కేంద్రంలో కిసాన్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలసేకరణ, విత్తన గోడౌన్లు, పంట బీమా అందించడం ప్రభుత్వ ఘనతేనన్నారు. గుంటూరు జిల్లా ఆచార్య ఎన్‌జిరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎల్. ప్రశాంతి మాట్లాడుతూ 2019లో 31వ స్థానంలో నుంచి ప్రస్తుతం 11వ స్థానానికి చేరుకున్నామని చెప్పారు. 2022లో అత్యున్నత స్కాచ్ అవార్డు కూడా పొందామని చెప్పారు. డ్రోన్ టెక్నాలజీలో డిసిజిఎ సర్టిఫికెట్ ఒక్క ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విద్యాలయానికే దక్కడం గర్వకారణమని పేర్కొన్నారు. ఏపిలో 2 వేల రైతు భరోసా కేంద్రాలకు డ్రోన్లు సరఫరా చేసేందుకు రూ.200 కోట్ల బడ్జెట్ ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు. దీని కోసం పైలెట్స్, కో-పైలెట్స్‌కు 12 రోజుల పాటు కడప, తిరుపతి, విజయనగరం, మారుటేరులలో శిక్షణ ఇచ్చేందుకు అనుమతి లభించిందని చెప్పారు. ఊటుకూరులో మొట్టమొదటి సారిగా కిసాన్ మేళా నిర్వహిస్తున్నామని చెప్పారు. వ్యవసాయంలో ఖర్చు తగ్గించుకునేందుకు వాడే ఎరువులు ఇక్కడి నుంచే ఉత్తప్పి కావడం గర్వకారణమని పేర్కొన్నారు. **ఆకట్టుకున్న ప్రదర్శనలు..** ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన కొత్త రకాల విత్తనాలు, జీవన ఎరువుల, నమూనా పంటలు, సూక్ష్మ రూప యంత్రీకరణ మోడల్స్, పుస్తకాలు, పురుగుల మందు వంటి ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఆయా కంపెనీల ప్రతినిధులు ప్రదర్శించిన స్టాల్స్‌ను మేళాకు హాజరైన రైతులు, మహిళా రైతులు వ్యవసాయాధికారులు, ప్రధాన శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు వీక్షించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఊటుకూరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఉన్న వివిధ నమూనా పంటరకాలను, పరిశోధన క్షేత్రాలను, ప్రదర్శన యూనిట్లను సందర్శించారు. **రైతులకు బహుమతులు..** వ్యవసాయ క్విజ్‌లో ప్రతిభ కనబరిచిన రైతులు సదాశివారెడ్డి, సత్యంరెడ్డి, పి. వెంకట సుదర్శన్, డీలర్లు నాగవేణికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం శాస్త్రవేత్తలు, రైతుల చర్చాగోష్టి ద్వారా రైతు సోదరులు వివిధ పంటల సాగులో ఎదురయ్యే సమస్యలకు తగిన సలహాలు, సూచనలు పొందారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యానవన సలహాదారులు ప్రసాద్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లారెడ్డి, డాక్టర్ పి. రాజశేఖర్, తిరుపతి, కడప, అన్నమయ్య జిల్లాల వ్యవసాయాధికారులు, ప్రధాన శాస్త్రవేత్తలు, ఏరువాక, కృషి విజ్ఞాకేంద్రం శాస్త్రవేత్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

కిసాన్ మేళాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి : జడ్జి

కడప : నిరాశ్రయులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత పేర్కొన్నారు. నిరాశ్రయుల వసతి గృహాన్ని గురువారం సందర్శించారు. అక్కడ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అనాథలు అభాగ్యులు, బిక్షాటన చేసే మహిళల కోసం, పురుషుల కోసం, రోడ్డు పక్కన బస్టాండు రైల్వే స్టేషన్ బహిరంగ ప్రదేశాలలో నివసిస్తున్న మహిళలు, ఒంటరి మహిళల కోసం ప్రభుత్వం ఉచిత నిరాశ్రయుల వసతి గృహాలు ఏర్పాటు చేసిందని చెప్పారు. సీనియర్ సిటిజన్ టోల్ ఫ్రీ నెంబర్ 14567 పైన అవగాహన కల్పించారు.

ట్రిపుల్‌ఐటిలో అక్రమ నియామకాలు

కడప అర్బన్ : ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోని ఇడుపులపాయి ట్రిపుల్ ఐటిలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి టెండర్లు పిలవకుండా శ్రీనివాస ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి అక్రమ నియామకాలకు వైసీపీ ప్రభుత్వం అవకాశం కల్పించిందని విమర్శించారు. పాఠశాలల ఆర్జెడిగా సమర్థవంతంగా పనిచేస్తున్న కృష్ణారెడ్డిని బదిలీ చేసి, వైసీపీకి అనుకూలంగా ఉన్న ప్రతాప్‌రెడ్డిని ఇన్ ఛార్జిగా నియమించి అక్రమాలకు మార్గం సుగమం చేసుకున్నారని విమర్శించారు.

తొలి రోజు అభ్యంతరాలు నిల్

కడప: 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన ఆదాయ అవసరాలు, విద్యుత్ రిటైల్ ధరలపై ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) గురువారం విశాఖపట్టణం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు ఎవరూ తమ అభ్యంతరాలను తొలి రోజు సమోదు చేయలేదు. కార్యక్రమంలో కడప విద్యుత్ భవన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కడప జిల్లా విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజినీరు ఎస్. ముని శంకరయ్య, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ చిన్న రాఘవులు పాల్గొన్నారు.

పిఎస్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రముఖ ఆడిటర్ పఠాన్ షరీఫ్ ఖాన్ కుమారుడు షాహిద్ ఖాన్ ఏర్పాటు చేసిన పిఎస్ డిస్ట్రిబ్యూటర్స్‌ను డిప్యూటీ సీఎం అంజాద్ బాషా ప్రారంభించారు. గురువారం నెహ్రూ పార్క్ ఎదురుగా ప్రముఖ జిందాల్ కంపెనీకి చెందిన పివిసి పైప్స్ అండ్ ఫిట్టింగ్స్ డిస్ట్రిబ్యూటరీ షోరూమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఖాసిం ఖాన్ కుటుంబ సభ్యులకు మంచి పేరు ఉందని, వీరు ఆడిటర్స్ రంగంలోనే కాకుండా వ్యాపార రంగంలో కూడా అడుగుపెట్టడం శుభపరిణామమని తెలిపారు. సీనియర్ ఆడిటర్ లయన్ పఠాన్ ఖాసిం ఖాన్ మాట్లాడుతూ వ్యాపార అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని కోరారు. ఆడిటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షరీఫ్ ఖాన్ మాట్లాడుతూ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్ డిస్ట్రిబ్యూటర్స్ తో పాటు గృహ అవసరాలకు విక్రయి స్తామని పేర్కొన్నారు. కంపెనీ రీజనల్ మేనేజర్ కన్నపీరన్ మాట్లాడుతూ జిందాల్ కంపెనీకి చెందిన డిస్ట్రిబ్యూటర్స్ కడప జిల్లాలో తమకు షరీఫ్ ఖాన్ కుటుంబం దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. పైపులు క్వాలిటీ, క్వాంటిటీతో లభిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పటాన్ అక్బర్ ఖాన్, ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, మన్సూర్ అలీ ఖాన్, డిస్ట్రి బ్యూటర్ షాహిద్ ఖాన్, ఆడిటర్ తౌహీద్ ఖాన్, వాహీద్ ఖాన్, జీఎస్టీ రాష్ట్ర డిప్యూటీ కమిషనర్ విజయలక్ష్మి, అనంతపురం డిస్ట్రిబ్యూటర్ రామ శేఖర్ రెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



పిఎస్ డిస్ట్రిబ్యూటర్స్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం బాషా, సీనియర్ ఆడిటర్ ఖాసింఖాన్

తల్లిదండ్రుల పాత్ర కీలకం : కలెక్టర్

కడప : రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ట్రాఫిక్ నిబంధనలతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకమైందని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా జేసీ సాయికాంత్ వర్మ, డిఎఫ్ఓ సందీప్ రెడ్డిలతో కలిసి ఆరవాణా శాఖ రూపొందించిన 'రోడ్డు భద్రత- ప్రమాదాల నివారణ'పై అవగాహన పెంచే పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 18 నుంచి 24 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో వారంరోజుల పాటు జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహిస్తారన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన ప్రభుత్వ సూచనలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యాలు ఈ అంశంపై పూర్తిగా బాధ్యత తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారుల్లో వాహనాల పార్కింగ్ పై దృష్టి పెట్టాలని, ఎలాంటి అనుమతులు లేకుండా రహదారుల్లో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లను గుర్తించడంతో పాటు రోడ్లను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

సొంత ఖర్చులతో ముళ్ల కంపల తొలగింపు

కాశినాయన : నరసాపురం-ఉప్పలూరు మార్గమధ్యంలో రోడ్డు కిరువైపులా కంప చెట్లు అధికంగా ఉండడంతో అనేకమైన ప్రమాదాలు చోటు చేసుకుంటుండడంతో ఉప్పలూరు సర్పంచ్ రాజ నారాయణరెడ్డి సోదరుడు రవీంద్రారెడ్డి తన సొంత ఖర్చుతో జెసిబితో గురువారం కంపచెట్లను తొగించారు. పలుమార్లు గ్రామస్తులు ఆర్అండ్‌బి అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో రవీంద్రారెడ్డి రైతులు, ప్రజల సౌకర్యార్థం చెట్లను తొంగించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

కడప : కెనరా బ్యాంకు అందించే సేవలు, పథకాలను ఖాతాదారులు, ప్రజలు ఉపయోగించుకోవాలని కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ కె.మురళీమోహన్ అన్నారు. గురువారం కెనరా బ్యాంక్ శంకరాపురంశాఖ ఆధ్వర్యంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మూడవ అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయినా కెనరా బ్యాంకు ప్రత్యేక డిపాజిట్ పథకం కింద 400 రోజులకు అత్యధికంగా వడ్డీ 7.75 శాతం ఆఫర్ చేస్తుందని చెప్పారు. ఇటీవల బ్యాంకు విడుదల చేసిన కెనరా ఆల్ ఇన్ వన్ మొబైల్ యాప్‌కు మంచి ఆదరణ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ సాయినాథ్, చీఫ్ మేనేజర్లు కృష్ణ ప్రసాద్, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

హజ్ హౌస్‌ను ఉపయోగంలోకి తేవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

గత ప్రభుత్వం రూ. 28 కోట్లతో నిర్మించిన 5 అంతస్తుల హజ్ హౌస్ భవనాన్ని వినియోగంలోనికి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ సహక రించాలని హౌస్ పరిరక్షణ కమిటీ కన్వీనర్, సంఘ సేవకులు కోరారు. గురువారం నగరంలోని షాహీ బ్యాంక్వెట్ హాల్‌లో కడప హజ్ హౌస్ విషయమై రౌండ్ టేబుల్ సమావేశం తన్వీర్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సలావుద్దీన్ మాట్లాడుతూ హజ్ హౌస్ వినియోగంలోని తెచ్చేందుకు డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ఎంపీ అవినాష్ రెడ్డి, కలెక్టర్ విజయరామరాజుకు మరో మారు వినతిపత్రం అందజేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. విలువైన సామగ్రి పాడైపోతుందని తెలిపారు. సమావేశానంతరం కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా సలావుద్దీన్, గౌరవ కన్వీనర్‌గా ముఫ్తి మొహమ్మద్ అలీ బాగ్దాదీ, కో-కన్వీనర్‌గా తన్వీర్ అహ్మద్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో టిడిపి నేత అమీర్ బాబు, జిలాన్ , కాంగ్రెస్ నేత నజీర్ అహ్మద్, జెఎసి బాబు భాయ్, సిపిఐ మొయినుద్దీన్, ఎంఆర్‌ఎఫ్ దస్తగిరి, వైసిపి నాయకులు గౌసేపీర్, సుభాన్ బాషా, ముఫ్తి ఇందాదుల్లా గారు, డాక్టర్ గౌసేపీర్ గారు, నూర్ బాషా సంఘం ఖదీర్ బాషా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సయ్యద్ సలావుద్దీన్

తరగని సంపద వేమన పద్యాలు

కలెక్టర్ వి.విజయ్ రామరాజు
ఘనంగా ప్రజాకవి వేమన జయంతి వేడుకలు

ప్రజాశక్తి - కడప/ కడప అర్బన్

సామాన్యులకు సైతం అర్థమయ్యే భాషలో తెలుగును వర్ణించిన ప్రజాకవి యోగి వేమన అని, తెలుగు సాహితీ రంగానికి ఆయన అందించిన పద్యాలు గొప్ప సంపదని కలెక్టర్ విజయ్ రామరాజు పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని వీసీ హాలులో యోగి వేమన జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జెసి సాయి కాంత్‌వర్మతో పాటు డిఎఫ్ఓ సందీప్ రెడ్డి ,యోగి వేమన విశ్వ విద్యాలయం లలిత కళల ప్రొఫెసర్ మల్లికారున రెడ్డి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆటవెలది పద్యాల రూపంలో సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే వాడుక భాషలో అద్భు తమైన కవిత్వం అందించి సామాజిక రుగ్మతలపై, సమాజ సంస్కరణకు కృషి చేసిన గొప్ప దార్శినికుడు వేమన అని అన్నారు. అంతకుముందు యోగి వేమన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, జిల్లా పర్యాటక అధికారి మల్లికారున రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. **వైవీయూలో..** యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బ్రౌన్ శాస్త్రి సమావేశ మందిరంలో గురువారం వేమన జయంతి నిర్వహించారు. వేమన చిత్రపటానికి విసి ఆచార్య రంగ జనార్ధన్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రిజిస్ట్రార్ వై.పి. వెంకట సుబ్బయ్య, ప్రిన్సిపల్ కె. కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య టి.శ్రీనివాస్, మాన వీయ శాస్త్ర డీన్ ఆచార్య రామప్రసాద్ రెడ్డి, మైసూరు లోని కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం పీఠాధిపతి ఆచార్య ఎం. రామనాథం నాయుడు వేమన, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు విశ్వవిద్యాలయ పరిపాలన భవనం నుంచి రహదారుల ద్వారా ఆర్ట్స్ బ్లాక్‌కు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, గ్రంథాలయ సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, మౌనిక పాల్గొన్నారు. **ఎస్‌పి కార్యాలయంలో.** యోగి వేమన జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి అన్బురాజన్ యోగి వేమన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 350 సంవత్సరాల కిందటే సమాజంలోని మూఢాచారాలను నిర్మూలనకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి (అడ్మిన్) తుషార్ డూడి, ఏ.ఆర్ అదనపు ఎస్‌పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఎఆర్‌డిఎస్‌పి ఎస్.పి బి.రమణయ్య, ఆర్ఐలు వీరేష్, సోమశేఖర్ నాయక్, ఆర్ఎస్ఐలు డిపిఒ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. **డాక్టర్ వైఎస్ఆర్ఎఫ్‌యూలో..** యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇసి సురేంద్రనాథ్ రెడ్డి వేమన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం లో డిప్యూటీ రిజిస్ట్రర్ రాజేష్ కుమార్ రెడ్డి, సూపరింటెండెంట్ వై. పవన్ కుమార్ రెడ్డి, నేషనల్ ఈవెంట్ కో- ఆర్డినేటర్ వై.మనోహర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు,అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థులు పాల్గొన్నారు. **ఆర్ట్స్ కళాశాలలో..** స్థానిక ప్రభుత్వ పురుషుల కళాశాలలో వేమన జయంతి సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ రీజనల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చెన్నకేశవరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ వేమన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగు శాఖాధ్యక్షులు డాక్టర్ యు. రమ్యజ్యోతి, హాజరతయ్య, రాజీవ్ బాబు, ఎంవిఎన్ సుధారాణి, విద్యా ర్థులు పాల్గొన్నారు. **పులివెందుల టౌన్ :** స్థానిక లయోలా పాలిటెక్నిక్ కళాశాలలో యోగివేమన జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫాదర్ బ్రిట్టో, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ విజయ్, సంస్కృత అధ్యాపకులు డాక్టర్ సాయి నరేంద్రకుమార్‌రెడ్డి, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** పట్టణంలోని రెడ్ల కళ్యాణ మండపంలో ప్రజాకవి యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రెడ్డి జనసంఘ్ ప్రొద్దుటూరు శాఖ అధ్యక్షులు బివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పలువురు యోగివేమన చిత్రపటానికి పుష్పాలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాల, బాలికలకు నిర్వహించిన రాష్ట్రస్థాయి వేమన పద్య పోటీల్లో విజేతలకు సీనియర్ విభాగంలో మొదటి బహుమతి రూ.12 వేలు, 2వ బహుమతి రూ.9వేలు, 3వ బహుమతి రూ.6 వేలు.. జూనియర్ విభాగంలో మొదటి బహుమతి రూ.10వేలు, రెండో బహుమతి రూ.8వేలు, 3వ బహుమతి రూ.5000, పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సొలేషన్ బహు మతులు అందజేశారు. **మైదుకూరు :** ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వేమన జయంతి వేడుకలు స్థానిక శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజ్ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్‌బి సురేష్‌బాబు, ఎన్ఎస్ఎస్ పిఒ, ప్రిన్సిపల్ భూమిరెడ్డి కళ్యాణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వేణుగోపాల్ నాయక్, డాక్టర్ సీత జస్వంత్, విజయ్, శేఖర్, మహబూబ్ బాషా, గంగులయ్య, పవన్, శీను, ప్రసాద్‌రెడ్డి, దస్తగిరి పాల్గొన్నారు.

వేమన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

కానిస్టేబుల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : ఎస్‌పి

ప్రజాశక్తి-కడప అర్బన్

ఎపి పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో ఈనెల 22న నిర్వ హించబోయే పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని ఎస్‌పి అన్బు రాజన్ పేర్కొన్నారు. నగరంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీ సు అధికారులు, రీజినల్ కో-ఆర్డినేటర్, సెంటర్స్ చీఫ్ సూపరింటెం డెంట్‌లతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పరీక్షలు నిర్వ హించే కేంద్రాల వద్ద చేయాల్సిన వివిధ ఏర్పాట్లను, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన నియమ నిబంధనలపై అధికా రులకు పలు సూచనలు చేశారు. సమీక్ష అనంతరం పాత కలెక్టరేట్‌లో ఉన్న పరీక్షా పత్రాల భద్రపరిచే గదిని , సిసి టీవీ కెమెరాల పనితీరును పరిశీ లించారు. స్ట్రాంగ్ రూముల రక్షణకు సంబంధించి కో-ఆర్డినేటర్స్, పోలీస్ అధికా రులకు పలు సూచనలు చేశారు. కడప, ప్రొద్దుటూరులలో పరీక్షలు నిర్వహి ంచడానికి ఏర్పాట్లు పూర్తి చేస్తు న్నామని చెప్పారు. అభ్యర్థులు నియమ నిబం ధనలు పాటిస్తూ సకాలంలో కేంద్రాలకు చేరుకుని పరీక్షలు రాయాలని పేర్కొన్నారు. సెల్ ఫోన్లు, అలాగే ఇతరత్రా ఎలాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, పర్సులు అనుమతించరన్నారు. హాల్ టికెట్, బాల్ పాయింట్ పెన్ మినహా ఇతర ఎలాంటి వస్తువులు అనుమతించబడవని వివరించారు. **ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్ :** ఎపి పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు (ఎపిఎస్ఎల్‌పిఆర్‌బి) ఆధ్వ ర్యంలో నిర్వహి ంచబోయే నిర్వహించనున్న పోలీస్ కాని స్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలకు భద్రతా పరమైన అంశాలు, భద్రత ఏర్పాట్లపై ఎస్‌పి అన్బురాజన్ స్థానియ యోగివేమన ఇంజినీరింగ్ కళాశలలో అధికారులు, రీజినల్ కో- ఆర్డినేటర్లతో సమీక్ష నిర్వహించారు. క్రమశిక్షణ పాటిస్తూ పరీక్షలను శ్రద్ధగా రాసి ప్రతిఒక్కరూ ఉత్తీర్ణత కావాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి, ప్రొద్దుటూరు ఎఎస్‌పి ప్రేర్ణా కుమార్, ఎఆర్ అదనపు ఎస్‌పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఎఆర్ డిఎస్‌పి రమణయ్య, రీజియన్ కో-ఆర్డినేటర్లు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

నేటి నుంచి చేతిరాత పోటీలు

పోరుమామిళ్ల టౌన్ : నేషనల్ హ్యాండ్ రైటింగ్ డే, స్వాతంత్ర్య సమర యోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా చేతిరాతపై ఈనెల 20, 21, 23 తేదీల్లో నిర్వహించనున్నట్లు అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమి డైరెక్టర్ ఎం. మల్లేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 3వ తరగతి నుంచి డిగ్రీ చదివే విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తామన్నారు. చక్కని దస్తూరి రాసిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశామన్నారు. వివరాలకు 7893101123లో సంప్రదించాలన్నారు.

ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి

వల్లూరు : అధికారులు ప్రణాళిక బద్ధంగా సమస్యలను పరిష్కరిస్తే మండలాభివృద్ధి సాధ్యమవుతుందని జడ్‌పిటిసి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. గురువారం ఎంపిడిఒ కార్యాలయంలో ఉపాధ్యక్షులు గంగయ్య ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశానికి హాజరయ్యే అధికారులు అజెండాలోని అంశాలతోపాటు అభివృద్ధికి సంబంధించిన అంశాలను సమావేశంలో చర్చించాల్సి ఉంటుందని చెప్పారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి అధికారులు సమస్యలు అభివృద్ధిపైనా స్పష్టమైన నివేదికలతో హాజరు కావాలన్నారు. తరువాత విద్య, ఉపాధి, వ్యవసాయం, గృహ నిర్మాణం తదితర శాఖల అధికారులు తమ శాఖల్లోని అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ నారాయణరెడ్డి, తహశీల్దార్ నారాయణరెడ్డి, వైసిపి కన్వీనర్ వీరారెడ్డి, ఇఒపిఆర్‌డి ప్రసాద్, అన్ని శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో ట్రైనీ కలెక్టర్ తనిఖీ

పోరుమామిళ్ల టౌన్ : మండలంలోని టేకూరిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ట్రైనీ కలెక్టర్ రాహుల్‌మీనా సందర్శించారు. పిహెచ్‌సిలో జరుగుతున్న నాడు - నేడు కార్యక్రమాలను పర్యవేక్షించారు. నిర్మాణంలో ఉన్న భవనాలను, మౌలిక వసతులను, అలాగే జాతీయ ఆరోగ్య పథకం పనులను, రికార్డులను పరిశీలించారు. డాక్టర్ మేరీ థెరిసాను పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట హెల్త్ ఎడ్యుకేటర్ సాధు వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ బాలాజీ, సుకన్య, సూపర్‌వైజర్లు నాగమ్మ, సరస్వతి పాల్గొన్నారు.

మేయర్‌ను పరామర్శించిన మంత్రి సురేష్

కడప అర్బన్ : అనారోగ్యంతో ఇటీవల హైదరాబాదులో చికిత్స చేయించుకుని స్వగృహానికి చేరుకున్న కడప మేయర్‌ను మున్సిపల్ శాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆది మూలపు సురేష్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మేయర్ త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసిపి కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

'కొప్పర్తి'కి బ్రహ్మసాగర్ నీరు వద్దు : సిపిఎం

ప్రజాశక్తి - బద్వేలు

కడప పారిశ్రామిక ప్రాంతానికి అవసరమైన నీటిని బి. మఠం రిజర్వాయర్ నుంచి తరలించడానికి ప్రభుత్వం చేసిన ప్రకటనను సిపిఎం వ్యతిరేకిస్తోందని, కొప్పర్తికి పది కిలో మీటర్లు దూరంలో ఉన్న గాలేరు-నగరి కాల్వ ద్వారా నీటిని అందించాలని సిపిఎం సీనియర్ నాయకులు బి.నారాయణ పేర్కొ న్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గాలేరు-నగరి కాల్వ ద్వారా చింతకొమ్మదిన్నె పైభాగాన నిర్మిస్తున్న గుర్రం గుంపు రిజర్వాయర్ నుంచి కానీ లేక బుగ్గవంక రిజర్వాయర్ నుంచి పారిశ్రామిక అవసరాలకు, కడప తాగునీటి అవసరాలకు అందించాలని పేర్కొన్నారు. ఇప్పుడు ప్రభుత్వం చేసిన ప్రతిపాదన ఖర్చుతో కూడా కూందని చెప్పారు. 70 కిలోమీటర్లకు పైగా పైపులైన్ వేయాల్సి ఉందని, కాంట్రాక్టర్ కోసమే కొత్త ప్రతిపాదన ప్రభుత్వం చేసిందని తెలిపారు గతంలో బ్రహ్మసాగర్ నుంచి ఆర్‌టిపిపికి నీటిని తరలించడం కాంట్రాక్టర్ల కోసం జరిగిందేనని గుర్తు చేశారు. బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ కింద బద్వేల్ నియోజకవర్గంలోని ఏడు మండ లాల్లో 1.55 లక్షల ఎకరాలకు సాగునీరు ప్రశ్నార్థంగా మారే అవకాశముందని ఆయన అన్నారు. తక్షణం అవసరమైన నిధులు కేటాయించి పంట కాలువలు పూర్తి చేసి సాగునీరు అందించాలని చెప్పారు. నియోజవర్గంలోని చెరువులన్నింటికీ బ్రహ్మసాగర్ నుంచి సాగునీరు అందించి నీటితో నింపాలని కోరారు తక్షణం ప్రభుత్వం ప్రతిపాదన ఉపసంహరిం చుకోవాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి .చంద్ర శేఖర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. వకుమార్, వి.అన్వేష్, నాయకులు పి.చాంద్‌బాషా, డి.వెంకటేష్, ఎం.చిన్ని, వీరయ్య, గురయ్య, పోలయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు బి. నారాయణ

వర్క్‌షాప్‌కు హాజరైన అధ్యాపకులు, విద్యార్థులు

భవిష్యత్తులో మంచి పరిశోధకులుగా ఎదగాలి

ప్రజాశక్తి - కడప

సైన్స్ పరిశోధనలలోని నూతన అంశాలను విద్యార్థులు తెలుసుకొని భవిష్యత్తులో మంచి పరిశోధకులుగా ఎదగాలని ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి) ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ అన్నారు. గురువారం ఆర్ట్స్ కళాశాలలో బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల సైన్స్ అకాడమీస్ లెక్చర్ వర్క్ షాప్ ఇన్ రీసెంట్ ట్రెండ్స్ ఇన్ జెనెటిక్స్ అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి వర్క్ షాప్‌లు తమ కళాశాలలో నిర్వహించడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. వర్క్ షాప్ కన్వీనర్ ప్రొఫెసర్ ఎన్. బి. రామచంద్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన పెంపొందించేందుకు సైన్స్ అకాడమీలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. వాటిని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ ప్రొఫెసర్ శివానందప్ప, డాక్టర్ ఎం. సుబ్బారెడ్డి, రిసోర్స్ పర్సన్ ప్రొఫెసర్ ఎన్. ఉపేంద్ర, వైవీయూ అధ్యాపకులు డాక్టర్ ఎన్.వి. రామిరెడ్డి, డాక్టర్ అను ప్రసన్న, డాక్టర్ సి. నరసింహారావు, డాక్టర్ పి. రవి శేఖర్, డాక్టరు శ్రీనాథ్, శివరామకృష్ణ, డాక్టర్ వై. సావిత్రి, డాక్టర్ వెంకటకృష్ణారెడ్డి, డాక్టర్ ఎం.వి. సురేష్, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ వీర నాగేంద్ర కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రికెట్ జట్టుకు ముగ్గురు జిల్లా క్రీడాకారులు ఎంపిక

ప్రజాశక్తి - కడప

ఆంధ్ర రాష్ట్ర సీనియర్ ఉమెన్ వన్డే క్రికెట్ జట్టుకు కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్‌కు చెందిన ముగ్గురు క్రీడాకారులు ఎన్.ఆర్. శ్రీ చరణి(ఎడమచేతి స్పిన్ బౌలర్), ఎన్.రోజా(వికెట్ కీపర్), ఏ. శిరీష (ఆల్ రౌండర్) ఎంపికయ్యారు. ఈ ముగ్గురు క్రీడాకారులు బరోడాలో నిర్వహించే బిసిసిఐ సీనియర్ ఉమెన్ వన్డే ట్రోఫీ మ్యాచ్లలో ఆంధ్ర రాష్ట్ర జట్టు తరపున ఆడనున్నారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ కు చెందిన ముగ్గురు క్రీడాకారులు ఆంధ్ర రాష్ట్ర సీనియర్ ఉమెన్ వన్డే క్రికెట్ జట్టుకు ఎంపిక కావడం పట్ల జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. భరత్ రెడ్డి, కార్యదర్శి ఏ. రెడ్డి ప్రసాద్, డిసిఎ ఎస్. కాజా మైనుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. మంచి ప్రతిభ కనబరిచి ఇండియా జట్టుకు ఎంపిక కావాలని వారు ఆకాంక్షించారు.

జూన్ నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ల నిర్మాణాలు జూన్ నాటికి పూర్తి చేయాలని ఆర్‌డిఒ జి.శ్రీనివాసులు తెలిపారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలోని సభా భవనంలో గురువారం నియోజకవర్గంలోని జమ్మలమడుగు అర్బన్, రూరల్, ముద్దనూరు, పెద్దముడియం, మైలవరం, కొండాపురం, ఎర్రగుంట్ల అర్బన్, రూరల్ హౌసింగ్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ఇకనుంచి ప్రతి గురువారం నియోజకవర్గస్థాయిలో ఇళ్ల నిర్మాణాలపై చర్చిస్తామన్నారు. ప్రతి వారానికి పనిలో అభివృద్ధి కనపడాలన్నారు. జిల్లాలో జమ్మలమడుగు నియోజకవర్గం జగనన్న ఇళ్ల నిర్మాణంలో మూడవ స్థానంలో ఉందన్నారు. జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలో అంబవరం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఇళ్ల నిర్మాణం శరవేగంగా పూర్తవుతుందన్నారు. మైలవరం, జమ్మలమడుగు రూరల్, కొండాపురం ప్రాంతాల్లో కొంత వెనుకబడి ఉందని, అక్కడి అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వచ్చే వారానికి అభివృద్ధి కనపడాలన్నారు. కార్యక్రమంలో డిఇ విజయబాబు, ఆరు మండలాల హౌసింగ్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

గ్రామ పంచాయతీలోని ప్రజలు ఇంటి, కుళాయి పన్నులు సకాలంలో చెల్లించాలని ముద్దనూరు మేజర్ పంచాయతీ కార్యదర్శి గురుమోహన్ కోరారు. స్థానికంగా గురువారం ఆయన మాట్లాడుతూ కొత్తగా నిర్మించిన భవనాలకు పంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. తద్వారా పంచాయతీ అభివృద్ధి చెందుతుందన్నారు. పన్నులు సకాలంలో చెల్లించి వెంటనే రశీదులు తీసుకోవాలన్నారు. ఆస్తి బదలాయింపు, జమీను, మార్కెట్ విలువ, భవన నిర్మాణాలకు సంబంధించి నగదు రూపంలో కాకుండా ఆన్‌లైన్ ద్వారా చలానా రూపంలో చెల్లించాలన్నారు. నగదు ఎవరికి ఇచ్చినా గ్రామ పంచాయతీ బాధ్యత వహించదన్నారు. ఆరుబయట, రోడ్లపైన చెత్త, మురుగు నీరు వేయరాదని ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. పంచాయతీ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా తప్పదని ఆయన హెచ్చరించారు. కాలువల శుభ్రత, చెత్త సేకరణలో పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే తమ దృష్టికి తేవాలన్నారు.

వేంపల్లె వాసికి డాక్టరేట్

ప్రజాశక్తి - వేంపల్లె

నరేష్‌కుమార్

వేంపల్లె గ్రామానికి చెందిన ముకిరి నరేష్‌కుమార్‌కు ఫ్యాకల్టీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రామా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. నరేష్ కుమార్ శాంతిరాం మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తు న్నారు. 'కో-రిలేషన్ ఆఫ్ సూపరాక్సైడ్ డిస్మిటేజ్ జీన్ పాలిమార్ఫిజం విత్ టోటల్ యాంటీ ఆక్సిడెంట్ కెపాసిటీ ఇన్ టైప్-2 డయాబెటిస్ పేషెంట్స్' అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ నేపథ్యంలో పరిశోధన గ్రంథానికి ఉత్తరప్రదేశ్ కాన్పూర్‌లో ఉన్న ఫ్యాకల్టీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రామా యూనివర్సిటీ డాక్టరేట్ ఇచ్చిందని నరేష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు.

నిబంధనలు విధిగా పాటించాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే సమయంలో నియమ, నిబంధనలు విధిగా పాటించాలని పులివెందుల డిఎస్‌పి శ్రీనివాసులు సూచించారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా ఎంవిఐ బి.వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో డిఎస్‌పి కార్యాలయంలో గురువారం వారోత్సవాల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ జాగ్రత్తలు పాటిస్తే మనం సురక్షితంగా గమ్యం చేరుకోగలమన్నారు. కార్యక్రమంలో ఆర్‌టిసి డిఎం పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని ఎంవిఐ నారాయణ నాయక్ పేర్కొన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలను రోడ్డుపై ఓవర్ టేక్ చేయకూడదని సూచించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ వాడకూడదన్నారు. శీతాకాలంలో దట్టమైన పొగమంచు ఉన్న సమయంలో ప్రయాణం చేయకుండా ఉండడం ఉత్తమమని తెలిపారు. కార్యక్రమంలో ఎంవిఐ శ్రీనివాసరెడ్డి, 3 టౌన్ ఎస్‌ఐ కృష్ణంరాజు నాయక్, ఎస్‌ఐ తిమోతి, హెచ్‌సి విజయకుమార్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ముద్దనూరు : స్వచ్ఛత పక్వాడ 2023 కార్యక్రమంలో భాగంగా మేధా డిగ్రీ కళాశాలలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో బద్వేల్ ఎంవిఐ శంకర్‌నాయక్, మేధా విద్యా సంస్థల చైర్మన్ చెన్నారెడ్డి నరసింహులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వరుస మోటర్ బైకుల దగ్ధం..!

ఒకే రోజు మూడు బైకులకు నిప్పు - హడలిపోతున్న ప్రజానీకం

ప్రజాశక్తి - వేంపల్లె

నిప్పు పెట్టడంతో ఖాళీ పోయిన బైకులు

మాట్లాడుతున్న బాధితులు

వేంపల్లెలో చోటుచేసుకుంటున్న వరుస బైక్‌ల దగ్ధంతో స్థానికులు హడలిపోతున్నారు. ఇంటి బయట ఉన్న వాహనాలకు రాత్రివేళ గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెడుతున్నారు. మూడు రోజులు నుండి వరుసగా తెల్లవారుజామున ఒకే సమయంలో వాహనాలకు కాల్చుతున్నారు. పోలీసులు రాత్రి సమయంలో ముమ్మురంగా గస్తీ చేస్తున్నామని చెబుతున్నా.. గుర్తు తెలియని వ్యక్తులు వాహనాలకు నిప్పు పెడుతూనే ఉన్నారనే చర్చలు జరుగుతున్నాయి. ఇది పోలీసులకు పెను సవాల్‌గా మారిందనే చర్చించుకుంటున్నారు. ఆయా ప్రాంతాల్లో సిసి కెమెరాలు లేకపోవడంతో నిందితులను గుర్తించేందుకు వీలు కావడం లేదు. రెండు రోజుల క్రితం గాంధీ రోడ్డులోని రాముల గుడి వద్ద సరస్వతికి చెందిన స్కూటీని పెట్రోల్ పోసి కాల్చేశారు. మరుసటి రోజే అదే ప్రాంతంలోని మరో వీధిలో హుసేన్‌కు చెందిన కారుకు నిప్పు పెట్టారు. మళ్లీ గురువారం తెల్లవారుజామున రెండు గంటలకు వేంపల్లెలోని మేదర వీధిలో ఆర్ల వెంకటనరేష్‌కు చెందిన ఒక మోటర్ బైకు, ఆర్ల సుధకు చెందిన మోటర్ బైకును పెట్రోల్ వేసి కాల్చేశారు. అలాగే రాములగుడి వద్ద సుశాంత్‌కు చెందిన మరో స్కూటీకి నిప్పు పెట్టారు. మేదర వీధికి చెందిన ఆర్ల సుధ సంక్రాంతి పండుగకు కడప నుండి వేంపల్లెకు తల్లిదండ్రుల ఇంటికి వచ్చారు. సెలవులు పూర్తి కావడంతో కడపకు వెళ్లాలని అనుకునే సమయంలో మోటర్ బైకుకు నిప్పు పెట్టడంతో బైకు కాలిపోయిందని బాధితురాలు సుధ వాపోయారు. శబ్దం రావడంతో బయటికి వచ్చి చూడగా రెండు బైకులు ఒక చోట వేసి నిప్పు పెట్టారని వెంకటనరేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆలస్యమై ఉంటే ఇంటికి కూడా మంటలు అంటుకునేవని బాధితులు వాపోయారు. కరెంటు వైర్లు కూడా కాలిపోయాయని తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు నిందితులను పట్టుకొని మోటర్ బైకులు కాల్చి వేయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీ

చావిడిని ప్రారంభిస్తున్న ఎంపీ, నాయకులు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం ముందుకెళుతోందని కడప ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. స్థానిక నగిరిగుట్ట సున్నం బట్టి సమీపంలో ఉన్న గుగుడు కుళాయిస్వామి పీర్ల చావిడిని గురువారం ఎంపీ ప్రారంభించారు. ఇందుకోసం రూ.7లక్షల 50వేలు పాడా నిధులు కేటాయించారు. ప్రారంభించిన వారిలో పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, పులివెందుల ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్‌రెడ్డి ఉన్నారు. కౌన్సిలర్ గుల్జార్ మహబూబాషా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆంజనేయ స్వామి గుడికి సంబంధించి ఎండోమెంట్ ద్వారా రూ.30 లక్షలతో నిర్మించే గుడికి భూమిపూజ చేశారు. రాముస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ యజమాని వీరారెడ్డి, కాంట్రాక్టర్ రవి, లక్ష్మీప్రసన్న, లక్ష్మీభార్గవి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో ప్రజలు సుభిక్షం

వేంపల్లె : వైసిపి పాలనలో ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు మంజూరు కావడం వల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ముత్తుకూరు గ్రామంలో గురువారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ముత్తుకూరులోని డ్రయినేజి సమస్యను పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజ నీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. భూ సమస్యలు, పింఛన్ సమ స్యలను స్థానికులు ఎంపీ దృష్టికి తెచ్చారు. భూ సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను కోరారు. కార్యక్రమంలో ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి, ఎంపిపి లక్ష్మిగాయత్రి, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, ఎంపిటిసిలు భారతి, పద్మా రాజ్‌కుమార్, చంద్రఓబుల్‌రెడ్డి, ఎంపిడిఒ మల్లికార్జునరెడ్డి, ఎడిఇ శ్రీకాంత్, తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎఒ రాజేంద్ర ప్రసాద్, హెచ్‌ఒ రెడ్డయ్య, సర్పంచు కుమారి, ఎపిఒ చంద్రశేఖర్, ఎపిఎం బాలస్వామి, ఎస్‌ఐ తిరుపాల్ నాయక్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణంలో అన్ని రకాల సహకారం

ప్రజాశక్తి - మైదుకూరు

ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

నంద్యాలంపేట సచివాలయ పరిధి ముక్కొండ వద్ద నిర్మిస్తున్న జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణాలు చేపట్టేవారికి ప్రభుత్వం అన్ని రకాలా సహకారం ఇస్తుందని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. మైదుకూరు మున్సిపాలిటీలోని 11వ సచివాలయ ప్రజలు 18వ వార్డులో నిర్వహించిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఇంటి పట్టాలివ్వాలని ఎమ్మెల్యేను కోరారు. అడిగిన వారిలో అర్హులను గుర్తించి గురువారం ఎంపిడిఒ కార్యాలయంలో ఇంటిస్థలాల పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇల్లులేని వారికి ఇంటి పట్టాలను అందించామన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సిఎం జగన్‌కు, ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఎలాంటి సమస్య వచ్చినా సచివాలయ, వాలంటరీ వ్యవస్థ ద్వారా కేవలం 90 రోజుల్లో ప్రభుత్వం పరిష్కారం చూపిస్తుందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇళ్ల పట్టాలు కావాలని అడిగిన పేదలకు కేవలం 60 రోజుల్లోనే పట్టాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన అనడానికి ఇది నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సచివాలయ, వాలంటరీ వ్యవస్థ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర, వైస్ చైర్మన్ చాపల షరీఫ్, వైస్ ఎంపిపి ఊటుకూరు రఘురామిరెడ్డి, మూలే భరత్‌రెడ్డి, భూమిరెడ్డి సుబ్బా రాయుడు, మున్సిపల్ కమిషనర్ రాముడు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు వరం సిఎం సహాయనిధి : ఎమ్మెల్యే

చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన సిఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సిఎం సహాయం ఎంతో ఉపయోగమన్నారు. అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యే ప్రత్యేకకృషికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉప్పలపాటి యోబు, గురప్ప, రామకృష్ణ, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు

మైలవరం : అర్హతే ప్రామాణికంగా పథకాలను వైసిపి ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దొమ్మర నంద్యాల-1 సచివాలయ పరిధిలో గురువారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాలు అర్హత ఉన్నా ప్రతి ఒక్కరికి అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి పథకాలు రాకపోతే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వాలంటీర్ వ్యవస్థను తీసుకురావడం వల్ల ప్రతి ఒక్కరికీ పథకాల అమలు తీరు, వాటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలనే వాటిపై అవగాహన తెస్తున్నారన్నారు. కార్యక్రమంలో వినయ్‌కుమార్‌రెడ్డి, రామయ్య, ఎంపిడిఒ రామచంద్రారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారపురెడ్డి శివ గురివిరెడ్డి, బడిగింజల చంద్రమౌళి, శివభాస్కర్‌రెడ్డి, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు వేగవంతం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

కొలతలు తీస్తున్న సిబ్బంది

పట్టణంలో కడప రింగ్ రోడ్డు నుండి ఎపిఎస్‌జిఒ హోమ్ వరకు, అక్కడి నుండి అంబకపల్లి రోడ్డులోని వైయస్సార్ సర్కిల్ వరకు 80 అడుగుల రోడ్ల విస్తరణ చేసేందుకు గురువారం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఆధ్వర్యంలో సర్వేర్లతో కలిసి కొలతలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలవకుండా 66 అడుగుల రోడ్డును 80 అడుగులు చేస్తున్నట్లు తెలిపారు. కొలతలు అయిపోయిన వెంటనే నోటీసులను జారీ చేసి రోడ్డు వెడల్పు ప్రక్రియను మొదలు పెడతామన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలక్కుండా చేస్తామన్నారు. ఇందులో భూములు, ఇల్లుగాని కోల్పోయిన వారు సంబంధించిన దస్తావేజులు తీసుకొని శనివారం ఆర్‌డిఒను కలవాలన్నారు.

దేశ సమస్యలు పరిష్కరిస్తాననడం హాస్యాస్పదం

- పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కరించలేని తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ దేశ సమస్యలను పరిష్కరిస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. స్థానికంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం బిఆర్ఎస్ బహిరంగ సభలో పిట్టల దొర ప్రసంగాన్ని తెలంగాణ సిఎం కెసిఆర్ గుర్తుకు తెచ్చినట్లు ఉందన్నారు. ఎపి విభజన చట్టంలోని 9,10 షెడ్యూల్లో సంస్థల విభజన, కృష్ణ, గోదావరి నది జలాల సమస్యలు ఎనిమిదిన్నర సంవత్సరాలుగా రెండు రాష్ట్రాల మధ్య పరిష్కారం కాలేదన్నారు. గత 75 ఏళ్లల్లో దేశంలో అభివృద్ధి జరగలేదని చెప్పడం కెసి ఆర్ అవివేకమన్నారు. స్వతంత్రం వచ్చిన నాటి పరిస్థితులతో పోలిస్తే.. నేడు వ్యవసాయ, పారిశ్రామిక, సమాచార, ఎలక్ట్రానిక్, రవాణా, విద్యా, వైద్య, అంతరిక్ష రంగాల్లో దేశం అద్భుత ప్రగతిని సాధించిందన్నారు. సాధించాల్సింది ఇంకా ఉన్నా.. అభివృద్ధి లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెసు పాలనకు మోడీ పాలనను కెసిఆర్ ఒకేలా చూడడం సరికాదన్నారు. బిజెపి అప్రజాస్వామిక, మతతత్వ, కార్పొరేట్ పార్టీగా ఆయన పేర్కొన్నారు. ఎపికి సంబంధించి బిఆర్ఎస్ పార్టీ విఆర్ఎస్ (వాలంటరీ రిటైర్మెంట్ సమితి)కాక తప్పదని తులసిరెడ్డి పేర్కొన్నారు.

పార్టీని ముందుకు తీసుకెళుతున్నాం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

అచ్చెన్నాయుడును సన్మానిస్తున్న జెవి రమణారెడ్డి

టిడిపి జమ్మలమడుగు ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీని ముందుకు తీసుకెళుతున్నామని టిడిపి రాష్ట్ర కార్యదర్శి జంబాపురం వెంకట రమణారెడ్డి పేర్కొ న్నారు. మంగళగిరిలో గురువారం టిడిపి కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు అచ్చె న్నాయుడుతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రమ ణారెడ్డి మాట్లాడుతూ అచ్చె న్నాయుడు జమ్మలమడుగు రాజకీయ పరిస్థితులుపై ఆరా తీశారన్నారు. 175 స్థానాలకు సంబంధించి పరిశీలకులకు అధ్యక్షులు మార్గనిర్దేశం చేశారన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబుకు జమ్మలమడుగు ఎమ్మెల్యే సీటు గిఫ్టుగా ఇస్తామన్నామని తెలిపారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన ప్రతి కార్యక్రమం జయప్రదం చేస్తున్నామని తెలిపారు. అధ్యక్షులు అచ్చెన్నాయుడును రమణారెడ్డి సన్మానించారు.

కష్టాలు తీరాలంటే టిడిపిని గెలిపించాలి

- జి.వి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రజల కష్టాలు తీరాలంటే టిడిపిని గెలిపించాలని ఆ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 8 వార్డు కృష్ణానగర్, స్వరాజ్యనగర్‌లో గురువారం ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు, ఆయన బామ్మర్ది బంగారెడ్డి అరాచకాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని ఆరోపించారు. ఎమ్మెల్యే రాచమల్లు పాలన ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజల పాలిట ఖర్మ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, 8వ వార్డు మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, సురసుర శ్రీనివాసులు, మధు, రాజ కులాయప్ప, శ్రీనాథ్, రజక సంఘం వెంకటరమణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీ చొరవతో భూ నిర్వాసితులకు న్యాయం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

విలేకరులతో మాట్లాడుతున్న మరకా శివకృష్ణారెడ్డి

కడప ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి చొరవతో భూ నిర్వాసితులకు న్యాయం జరిగిందని కాలుష్య నియంత్రణ మండలి బోర్డు రాష్ట్ర డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ ఆశీస్సులతో 12 ఏళ్ల నాటి పెండింగ్ సమస్యకు ఎంపీ పరిష్కార మార్గం చూపించారన్నారు. ఈ క్రమంలో వేముల మండలం కనంకిందకొట్టాల గ్రామానికి చెందిన ఏడు మందికి యురేనియం ప్రాజెక్టులో ఉద్యోగావకాశాలు కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచు రంగనాథ్, శీను ఉన్నారు.

గండి క్షేత్రంలో రికార్డులు తనిఖీ

వేంపల్లె : చక్రాయపేట మండలంలోని గండి క్షేత్రం ఆలయానికి సంబంధించిన రికార్డులను జిల్లా ఆడిట్ అధికారి మంజులవాణి తనిఖీ చేశారు. గురువారం ఆమె గండి క్షేత్రాన్ని సందర్శించారు. 202-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లావాదేవీలు, జమ ఖర్చులకు చెందిన పలు రికార్డులను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఆలయ అధికారి ముకుందరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎఎఒ రామచంద్రయ్య, ఆడిటర్లు ఎవి సురేష్‌కుమార్, భారతి, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

స్వామి వివేకానంద ఆదర్శనీయులు

వేంపల్లె : స్వామి వివేకానందుడుని అడుగు జాడల్లో ప్రతి విద్యార్థి నడవాలని ఎంఇఒ బండి వీరారెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ చంద్రమోహన్ సూచించారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గురువారం గంగా రూరల్ ఎన్విరాన్మెంట్ వెల్ఫేర్ సొసైటీ, కడప నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్ర పటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా మార్గంలో ప్రయాణించాలని కోరారు. వివేకానందుడుని ఆదర్శంగా తీసుకుంటే సమాజంలో పేరు ప్రతిష్టలు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సివిల్ డిపార్టుమెంటు హెడ్ లక్ష్మిప్రసాద్, గంగా రూరల్ ఎన్విరాన్మెంట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు శివకృష్ణ, రిటైర్డ్ ఉపాధ్యాయుడు గంగాధర్‌రెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

భారీగా చౌక బియ్యం పట్టివేత

ప్రజాశక్తి- ముద్దనూరు

ప్రభుత్వం ఉచితంగా పేదలకు సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న 25 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్ వరద కిషోర్‌రెడ్డి తెలిపారు. డిటి తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మలమడుగు నుండి పలమనేరుకు లారీలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గురువారం మధ్యాహ్నం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దనూరు నాలుగు రోడ్ల కూడలిలో ఎన్ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అధికారులు దాడి చేసి లారీని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బియ్యం విలువ రూ.3లక్షల 75 వేలు ఉంటుందన్నారు. లారీ డ్రైవర్ జమ్మలమడుగుకు చెందిన సయ్యద్ గైబు సాహెబ్, షేక్ బాషాను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడిలో జిల్లా అసిస్టెంట్ సరఫరా అధికారి తారకనాథ్‌రెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ రామకృష్ణ, ఎఎ బాలగంగాధర్ రెడ్డి, సిబ్బంది హరనాథ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదల జీవన ఉపాధికి చౌక బియ్యం అందజేస్తుంటే.. వాటిని కొందరు వారి స్వలాభాల కోసం ఆ బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు ఎగుమతి చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా బుధవారం రాత్రి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సిఐ ఈదురుబాషా సిబ్బందితో కలిసి పట్టణంలోని వినాయక నగర్ మసీదు సమీపంలో 80బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎపి 39 టిఎక్స్ 4392 నెంబర్ గల అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారేజీలో స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ పట్టణానికి చెందిన శాంతినగర్ వాసి షేక్ సులేమాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఎస్‌ఐ కృష్ణయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారని సిఐ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, KADAPA.
O.S. No. 595/2022
Andhra Pragathi Grameena Bank,Represented by its Chief Manager, Jayanagar Colony Branch, Kadapa. **...Petitioner/Plaintiff**
Vs
1) Sunkesula Ramudu, S/o. S. Dastagiri, Hindu, aged about 45 years,Business, residing at D.No. 3/16, Chinna Lebaka Village, Tappetla Post,Vallur Mandal, Kadapa District.
2) Thammisetty Venkata Subbaiah, S/o. T. Subbanna, Hindu, aged about 42years, Business, residing at D. No. 3/265, Ramanjaneyapuram, Kadapa city. **...Respondents/Defendants**
NOTICE TO DEFENDANT No.1
Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendant No.1 to appear on 23-01-2023 at 10:30 A.M. in the above Court, failure to appear by you the matter will be decided exparte.
//BY ORDER OF THE HON'BLE COURT//
B. SYAM SUNDER
Advocate for plaintiff,
KADAPA

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE, KADAPA.
O.S.No. 714/2021
State Bank of India, Yerramukkapalli Branch, Kadapa. **...Plaintiff**
Vs
1. G.Subbanna, S/o Subbaiaha.
2. G.Balashoury, S/o Subbanna,
Both are residing at Kopparthipalli, Prakasampalli, Kopparthi (Po), C.K.Dinne (M), Y.S.R.Dist. **...Defendants**
నోటీసు
పై నెంబరులో వాది, ప్రతివాదులపై బాకీ నిమిత్తం దావా దాఖలు చేసివున్నారు. ప్రతివాదులు నోటీసుకుగాను 24-1-2023 తేదీకి వాయిదా వున్నది. ప్రతివాదులుకు ఆక్షేపణలున్న యెడల పై కోర్టులో ఉదయం గం॥10.30లకు వాయిదాకు హాజరయి తెలుపుకొనవచ్చును. లేనంతట పరోక్షములో ఎక్సపార్టీగా తీర్మానించబడును.
జి. వెంకటేశ్వరరెడ్డి
వాది తరపున అడ్వకేటు,
కడప.

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE, KADAPA.
O.S.No. 835/2021
Panjab National Bank, Kadapa. **...Plaintiff**
Vs
1. U.Bhaskar Reddy, S/o U.Nagi Reddy, D.No. 39/406-1-12, Vivekananda Nagar, Kadapa City.
2. Y.Venkata Prasad Rao, S/o Y.V.Subba Reddy, D.No.3-44 Gandhi Nagar, Chinna Guruvaleru, Y.S.R.Dist. **...Defendants**
నోటీసు
పై నెంబరులో వాది, ప్రతివాదులపై బాకీ నిమిత్తం దావా దాఖలు చేసివున్నారు. ప్రతివాదులు నోటీసుకుగాను 30-1-2023 తేదీకి వాయిదా వున్నది. ప్రతివాదులుకు ఆక్షేపణలున్న యెడల పై కోర్టులో ఉదయం గం॥10.30లకు వాయిదాకు హాజరయి తెలుపుకొనవచ్చును. లేనంతట పరోక్షములో ఎక్సపార్టీగా తీర్మానించబడును.
జి. వెంకటేశ్వరరెడ్డి
వాది తరపున అడ్వకేటు,
కడప.

మహారాజశ్రీ కమలాపురం జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.P.No. 42/2019
O.S.No. 180/2008
Yaparalla Samba Siva Reddy, S/o Nagi Reddy, Age 61 years, Hindu, Employee in I.C.L.residing at Yerraguntla Town and Mandal, Kadapa District. **...D.Hr**
Vs
S.K.Shabbir Peera, S/o Ghouse Peera, died his L.Rs J.Dr.No.1to4.
1) S.B.Bhanu, W/o Late S.K.Shabbir Peera, Age 48 years, Muslim, House wife,
2) S.Ghousiya, D/o Late S.K.Shabbir Peera, Age 30 years, Muslim, House Wife,
3) S.Haseena, D/o Late S.K.Shabbir Peera, Age 28 years, House Wife,
4) S.Ghouse Peera, S/o Late S.K.Shabbir Peera, Age 26 years, Muslim
All are residing at D.No.131-4-1156, C/o Sayed Billkush bhanu, Mattipeddapuli Street, Kadapa City and District. **...J.Dr's**
NOTICE
పై నెంబరు E.P. లోని J.Dr's No.1to 4 అయిన మీరు E.P. నోటీసు తీసుకొనుటకు రాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వు చేసివున్నారు. అట్టి ఉత్తర్వు మేరకు మీరు గాని, మీ వకీలు ద్వారా గాని రాజశ్రీ కోర్టు యెదుట హాజరు అగుటకు 31-1-2023వ తేదీన వాయిదా వేసివున్నారు. మీకు ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలసినది. లేని యెడల రాజశ్రీ కోర్టు వారు పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది: 31-1-2023.
D.Hr. తరపున న్యాయవాది
బి.నారాయణ రెడ్డి
అడ్వకేటు,
కమలాపురం.

In the Court of the Senior Civil Judge:Penukonda
I.P.No.07/2019
Between:
D.Adinarayana Reddy and others ...Petitioners
And
1.B.Jayaram
2.Unnam Krishna Chaithanya ...Respondents
పై నెంబరు I.P.7/2019 లోని 2వ ప్రతివాదికి నోటీసు
To,
Respondant No.2
Unnam Krishna Chaithanya S/o Unnam Shankar Rao, Age 36 years, Hindu, Private Employee, D.No.4-71, D.B.N. Halli, Rajampeta (Mandal), Kadapa District.
ఇందుమూలకముగా నీకు తెలియచేయడమేమనగా పై నెంబరు ఐ.పి.7/2019లోని అర్జీదారులు 1వ ప్రతివాదిని పాపరుగా డిక్లేరు చేయమని మరియు 2వ ప్రతివాదికి వ్రాసి యిచ్చిన సేల్‌డీడ్‌ను రద్దు చేయమని అర్జీదాఖలు చేసినారు. సదరి విషయములై నీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల 30-01-2023వ తేదిన ఉ॥10.30 గం॥లకు ఖుద్దన గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ వాదనను కోర్టువారికి తెలుపుకొనవలయును లేని యెడల మీ పరోక్షమందు పై అర్జీని తీర్మానము చేయుదురని యిందుమూలముగా నీకు తెలియచేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఎల్.విశ్వనాథ్, అడ్వకేట్
పెనుకొండ, శ్రీ సత్యసాయి జిల్లా.